# గిరిజన అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట



మెయిన్‌లో


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం | 25 మే, 2026 | పేజీలు : 04


### పేరుకే పెద్ద ప్రభుత్వ పాఠశాల

## ఇంటి బాట పట్టని ఉపాధ్యాయులు




**ప్రజాపక్షం/చెన్నారావుపేట:** ప్రభుత్వ పాఠశాలలో ఈసారైనా విద్యార్థులు సంఖ్యను పెంచేనాని పలువురు గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పెరుకే పెద్ద పాఠశాల తప్ప విద్యార్థులు లేక వేళ వేళ పోతున్న వైనం చెన్నారావుపేట గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో నెలకొంది. ఇదే పాఠశాలలో నలబై మంది విద్యార్థులు, తొమ్మిది మంది ఉపాధ్యాయులు ఉన్నారు. పాఠశాలలో సౌకర్యాలు ఉన్నప్పటికీ విద్యార్థుల పెంచే విషయంలో విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు చెప్తున్నారు. ప్రతి ఏటా ప్రభుత్వం నిర్వహించే బడిబాట కార్యక్రమం కేవలం రోడ్లపైకి ఫ్లెక్సీలు పెట్టి ఫోటో ఫోజులకే తప్ప ఒక విద్యార్థిని కూడా పెంచలేదని విద్యావేత్తలు విశ్లేషించుకుంటున్నారు. ఒకప్పుడు విద్యార్థులతో కళకళలాడే నేడు తరగతి లో విద్యార్థి లేక ఖాళీగా దర్శనమిస్తున్నాయి. ఇప్పటికైనా పెద్ద గ్రామంలో పెద్ద ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా విద్యాశాఖ అధికారులు చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు

### వరి కొయ్యలు కాల్చడం వల్ల

## ఆర్థిక, ప్రాణ నష్టం



ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**ప్రజాపక్షం/కమలాపూర్:** ఎండలు తీవ్రంగా ఉన్నందున రైతులు పొలాల్లో వరి కొయ్యలు, పంట అవశేషాలను కాల్చవద్దని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మండలంలోని మర్రిపెల్లిగూడెంతో పాటు పలు గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కొయ్యలు కాల్చడం వల్ల మంటలు అదుపుతప్పి పక్కనే ఉన్న పండ్ల తోటలు, తాటి వనాలు, మోటారు వైర్లు, కోతకు సిద్ధంగా ఉన్న పంటలు కాలిపోతున్నాయని అన్నారు. దీనివల్ల రైతులకు, గౌడ సోదరులకు భారీ ఆర్థిక నష్టం జరుగుతుందని, మంటల వల్ల భూమిలోని సూక్ష్మ జీవులు నశించి, దీర్ఘకాలంలో నేల నాణ్యత, పంట దిగుబడి తగ్గిపోతాయని అన్నారు. పంట అవశేషాలను కాల్చకుండా సేంద్రియ ఎరువులుగా, పశువుల మేతగా మార్చుకోవాలని, అగ్ని ప్రమాదాలు జరిగితే అధికారులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తక్కల్లపల్లి సత్యనారాయణ రావు, మర్రిపల్లిగూడెం గ్రామ సర్పంచ్ కదురు కవిత తిరుపతి, సింగిల్‌విండో మాజీ వైస్ చైర్మన్ ఎర్రం ఇంద్రసేనా రెడ్డి, మాజీ ఎంపిపి లక్ష్మణ్ రావు, మాజీ సర్పంచ్ కిరణ్‌మై విజయ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### పిఎం సూర్యఘర్– పిఎం కుసుమ్

## పథకాలపై అవగాహన

**ప్రజాపక్షం/వరంగల్:** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పిఎం సూర్యగర్ యోజన, పిఎం కుసుమ్ పథకాల ద్వారా ప్రజలు, రైతులు భారీగా లాభపడే అవకాశం ఉందని టిజి రెడ్కో జిల్లా మేనేజర్ గంధం రాజేందర్ తెలిపారు. పిఎం సూర్యగర్ యోజన ప్రచార కార్యక్రమాల్లో భాగంగా రాంకీ విల్లా టౌన్‌షిప్ ఆవరణలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమానికి టిజి ట్రాన్స్‌కో అశోక్, ప్రధాన కార్యదర్శి అశోక్, రాంకీ విల్లా ప్రాజెక్టు వైస్ ప్రెసిడెంట్ తోట పూర్ణచందర్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా గంధం రాజేందర్ మాట్లాడుతూ ప్రతి కుటుంబం తమ ఇళ్ల పైకప్పులపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకుని స్వయంగా విద్యుత్ ఉత్పత్తి చేసుకోవచ్చన్నారు. కేంద్ర ప్రభుత్వం పిఎం సూర్యగర్ యోజన కింద 1కిలోవాట్‌కు రూ.30వేల, 2 కిలోవాట్లకు రూ.60 వేల, 3 కిలోవాట్లకు రూ.70 వేల వరకు సబ్సిడీ అందిస్తున్నట్లు వివరించారు. సోలార్ వ్యవస్థల ద్వారా విద్యుత్ బిల్లుల భారం తగ్గడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు అందుతుందన్నారు. అదనంగా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను గ్రిడ్‌కు విక్రయించి ఆదాయం పొందే అవకాశం కూడా ఉందని చెప్పారు. సోలార్ ప్యానెల్స్ ద్వారా సుమారు 25 సంవత్సరాల పాటు ఉచిత విద్యుత్ పొందవచ్చని పేర్కొన్నారు. పిఎం కుసుమ్ పథకం ద్వారా రైతులు తమ వ్యవసాయ భూముల్లో సోలార్ విద్యుత్ కేంద్రాలను ఏర్పాటు చేసుకుని స్థిరమైన ఆదాయం పొందవచ్చన్నారు. ఒక మెగావాట్ సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు 3.5 నుంచి 4 ఎకరాల భూమి అవసరమవుతుందని, ఆ భూమి సమీప సబ్‌స్టేషన్‌కు 5 కిలోమీటర్ల పరిధిలో ఉండాలని తెలిపారు. ఒక మెగావాట్ ప్లాంట్ ఏర్పాటు వ్యయం 3.5 కోట్ల రూపాయల వరకు అవుతుందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను 20 సంవత్సరాల పాటు కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటుందని రుణ సదుపాయాలు కూడా కల్పించనున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా రైతుల సంవత్సరానికి రూ. 50 లక్షల నుంచి రూ. 52 లక్షల వరకు ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు. రెండో విడత మార్గదర్శకాలు విడుదలైన వెంటనే రైతులు దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



## రైతు బీమా వయసు పరిమితిని ఎత్తివేయాలి

**ప్రజాపక్షం/ వరంగల్ :** రైతు బీమా వయసు పరిమితిని ఎత్తివేయాలని, రాజకీయ నాయకులకు లేని వయసు పరిమితి రైతులకు ఎందుకని అఖిల భారత రైతు కూలీ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచర్ల బాలరాజు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో రైతు తన పేరుతో ఉన్న వ్యవసాయ భూమి సాగు చేసుకునే క్రమంలో అకాల మరణం చెందితే అతని కుటుంబానికి రూ. 5 లక్షల రైతు బీమా పాలసీ డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించి జిఓ తీసుకువచ్చిందని, ఈ జీవో వల్ల రైతులకు పాక్షికంగానే మేలు జరుగుతుందని, మృతి చెందిన రైతు కుటుంబం భీమా డబ్బులు పొందాలంటే రైతు వయస్సు 59 సంవత్సరాలు లోపే ఉండాలని, దీనివల్ల గ్రామాల్లో ఉమ్మడిగా జీవించే రైతు కుటుంబాలలో భూమి అంతా ఇంటి పెద్ద పేరుతోనే ఉండడంవల్ల అతని వయసు 60 సంవత్సరాలు దాటి ఉండటం వల్ల రైతు కుటుంబానికి బీమా డబ్బులు వచ్చే పరిస్థితి లేదని, ఆస్తుల పంపకాలు జరుగక, ఇంటి పెద్ద పేరుతోనే మొత్తం భూమి ఉండడం వల్ల కుటుంబ సభ్యులకు ఆర్థికంగా ఈ బీమా ఉపయోగపడడం లేదన్నారు. దాదాపుగా 80 సంవత్సరాలు ఉన్నటువంటి వివిధ రాజకీయ పార్టీల నాయకులు గ్రామపంచాయతీ నుండి మొదలు రాష్ట్రపతి ఎన్నికల వరకు వృద్ధాప్యంలో ఉన్నప్పటికీ వారికి పోటీ చేసే అర్హత ఉంటుంది కానీ ఆరుగాలం కష్టపడి దేశ ప్రజలకు తిండిబెట్టే రైతు మరణిస్తే అతని కుటుంబం బీమా ప్రయోజనం పొందడం కోసం 59 సంవత్సరాల పరిమితి ఉంటే వారికి ఎట్లా న్యాయం జరుగుతుందని ప్రశ్నించారు. గత ప్రభుత్వం చేసిన ఈ బీమా పాలసీ వయసు పరిమితిని ఎత్తివేసి రైతు కుటుంబాలకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## విజయవంతంగా సమర్థ భారత్ కాన్క్లేవ్ నిర్వహణ

**ప్రజాపక్షం/వరంగల్:** ఏఐఎస్ఈసీటి ఇండియా ఆధ్వర్యంలో 5వ సమర్థ భారత్ కాన్క్లేవ్‌ను మే 22, 2026న హైదరాబాద్‌లోని ది మనోహర్ హోటల్‌లో విజయవంతంగా నిర్వహించారు. "వికసిత భారత్ కోసం తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌ను పునఃకల్పన చేయడం, ఏఐ ఆధారిత నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక సమావేశం మరియు సామాజిక వ్యాపారాలు" అనే అంశంపై ఈ కార్యక్రమం జరిగింది.ఈ కాన్క్లేవ్‌లో ప్రముఖులు, పరిశ్రమల నాయకులు, విద్యావేత్తలు, నైపుణ్యాభివృద్ధి భాగస్వాములు, వృత్తి శిక్షకులు, సంస్థాగత భాగస్వాములు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లక్ష్మణ్ కొర్ర హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ, భారతదేశ భవిష్యత్‌కు అనుగుణమైన నైపుణ్యాలను అభివృద్ధి చేయడం, డిజిటల్ సాధికారత ఏఐ, లిటరసీ కార్యక్రమాల ద్వారా జరుగుతున్న కృషిని అభినందించారు.ఈ సందర్భంగా రజత్ చతుర్వేది మాట్లాడుతూ ఏఐఎస్ఈసీటి సంస్థను ఇప్పుడు ఏఐఎస్ఈసీటి ఇండియాగా పునఃబ్రాండింగ్ చేసినట్లు తెలిపారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, వ్యాపారారంభం, ఆర్థిక సమావేశం, డిజిటల్ సాధికారత రంగాల్లో దేశ నిర్మాణానికి కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ కేంద్రాలు, అత్యుత్తమ సేవలు అందించిన వృత్తి శిక్షకులను పురస్కారాలతో సత్కరించారు. నైపుణ్యాభివృద్ధి మరియు విద్యారంగంలో చేసిన విశేష కృషికి గాను ఈ అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరి మహేంద్ర, బి. శ్రీకాంత్, శ్రీనాథ్ విజయలక్ష్మి ప్రముఖులు పాల్గొన్నారు. ఏఐ ఆధారిత నైపుణ్యాభివృద్ధి, సమగ్ర విద్య, వ్యాపారారంభం, కార్యక్రమాలను మరింత బలోపేతం చేస్తూ వికసిత భారత్ లక్ష్య సాధనకు కలిసి పనిచేయాలని సంకల్పంతో కాన్క్లేవ్ ముగిసింది.

## జానపద గిరిజన పరిశోధనలను వెలుగులోకి తీసుకురావాలి



**ప్రజాపక్షం/హనుమకొండ:** సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం జానపద గిరిజన విజ్ఞాన పీఠం ఆధ్వర్యంలో గత మూడు దశాబ్దాలుగా సేకరించిన పరిశోధనలను పుస్తక రూపంలో ముద్రించి వెలుగులోకి తీసుకురావాల్సిన ఆవశ్యకత ఉందని తెలంగాణ తెలుగు అకాడమీ చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ అన్నారు. నూతనంగా అకాడమీ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఆచార్య కూరపాటి వెంకట నారాయణ ఆదివారం హనుమకొండ బాలసముద్రంలోని ఆయన నివాసంలో జానపద గిరిజన విజ్ఞాన పీఠం పీఠాధిపతి డా.గడ్డం వెంకన్న ఆధ్వర్యంలో పీఠం అధ్యాపకులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వెంకట నారాయణ మాట్లాడుతూ ఇంటర్,డిగ్రీ, ఇతర పోటీ పరీక్షల కోసం విద్యార్థులను తీర్చిదిద్దేందుకు నాణ్యమైన పుస్తకాలను తెలంగాణ తెలుగు అకాడమీ ముద్రిస్తుందన్నారు. ఈ క్రమంలోనే వివిధ పోటీ పరీక్షలకు అవసరమయ్యే విలువైన సమాచారాన్ని జానపద, గిరిజన బహుముకాంశాల పేరిట సేకరించి పీఠంలో భద్రపరచడం గొప్ప విషయంగా అభివర్ణించారు. ఈ పరిశోధన సమాచారాన్ని పుస్తక రూపంలో ముద్రించి భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. వరంగల్ లోని జానపద గిరిజన విజ్ఞాన పీఠంలో విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను అందిస్తామన్నారు. అధ్యాపకులకు సులువుగా బోధించే విధంగా కరదీపికలను ముద్దిస్తామన్నారు. విద్యార్థుల సంక్షేమం తో పాటు జాతీయస్థాయి పోటి పరీక్షల్లో సత్తా చాటేందుకు మంచి పుస్తకాలను ప్రచురిస్తామన్నారు.విద్య, విజ్ఞానం, వైద్య రంగాల్లో సాంకేతిక అంశాలతో విభిన్న పుస్తకాలను మంచి రచయితలతో రూపొందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కేయూ దురవిద్య కేంద్రం ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ కొట్టే భాస్కర్ , పీఠం అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దళిత రత్నఅవార్డు గ్రహీత ఎర్ర.ప్రకాష్‌కు ఘన సన్మానం



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్..అంబేద్కర్ జయంతి ఉత్సవాల2026 కమిటి తెలంగాణ రాష్ట్ర ఎసీ, ఎస్టీ దివ్యాంగుల కమిటీ చైర్మన్ అద్లూరి లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన కమిటీ నిర్వహించిన ఉత్సవాల కమిటి హనుమ కొండ జిల్లా హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామం ఎర్ర ప్రకాష్ కు దళిత రత్నఅవార్డును బహూకరించింది. సామాజిక సేవలను గుర్తించి దళిత రత్న అవార్డును ప్రకాష్ కు అందజేసి,కమిటీ అభినందించింది.ఈసందర్భంగా ఆదివారం 19881989బ్యాచ్ 10వ తరగతి పూర్వ విద్యార్థులైన,అతని స్నేహితులు కోడం బిక్షపతి ఆధ్వర్యంలో ఆదివారం దళితరత్న అవార్డు గ్రహీత ప్రకాష్ కు బోకేను అందించి,శాలువాలతోబొకేతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భోగి సుధాకర్ మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా, హనుమ కొండ జిల్లా కాంగ్రెస్ ఎస్ సి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పార్టీకి సేవలు అందిస్తూ,సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న ,ప్రకాష్ ను ప్రశంసించారు.దళితరత్న అవార్డు రావడం మన 1988 1989 10వ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులకు దక్కిన గౌరవంగా భావిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పాడి రామకృష్ణారెడ్డి, దేవన బోయిన కుమారస్వామి, మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ ,ఎర్ర రామస్వామి, మాజీ సింగల్ విండో మెంబర్ రేణికుంట్ల చిరంజీవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోలి వెంకట రంగారెడ్డి, కోడం బిక్షపతి,వెలి సోజు కిష్టయ్య , పొన్నోజు రాజ్. కుమార్ హసన్ పర్తి మండల ప్రజాపక్షం రిపోర్టర్ ఎర్ర కుమారస్వామి బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మలకు హాజరైన మండల యూత్ కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/మంగపేట:** మంగపేట మండలం బోర్ నర్సాపురం గ్రామంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కంగాల నాగచైతన్య తాత జనగం లక్ష్మయ్య ఇటీవల వడదెబ్బతో మృతి చెందాడు. శుక్రవారం వారి పెద్దకర్మకు మండల యూత్ కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. వారి కుటుంబాన్ని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాడిషా ఆదినారాయణ పరామర్శించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని మనోధైర్యం చెప్పాడు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ గౌరవ అధ్యక్షులు కస్ప ముకుందం. యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు మల్యాల నరేష్, యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నూతలకంటి రాజు యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బిల్పాటి నరేష్, మండల యూత్ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి మూగల చంటి, ఎన్ఎస్‌యు మండల అధ్యక్షులు బోడ జయరాజ్జు, నాగేంద్రబాబు, మురళి, రామచందర్, గద్దల మురళి, నరేందర్, సతీష్, నారా సాంబం, లంజపెల్లి జ్ఞానేష్, దుర్గారావు, పూనం నాగేష్ పాల్గొన్నారు.

## బేస్ బాల్ పోటీలకు విజ్‌డమ్ విద్యార్థిని ఎంపిక



**ప్రజాపక్షం/నర్సంపేట:** పట్టణంలోని విజ్ డమ్ హై స్కూల్ కు చెందిన ఏ. చందన అనే విద్యార్థిని సబ్ జూనియర్ బేస్ బాల్ పోటీల్లో జాతీయ స్థాయికి ఎంపికైనట్లు జిల్లా బేస్ బాల్ కార్యదర్శి అర్జున్ తెలిపినట్లు పాఠశాల డైరెక్టర్ జావేద్ తెలిపారు. ఆదివారం పాఠశాల ఆవరణలో సబ్ జూనియర్ బేస్ బాల్ పోటీల్లో జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థిని చందన,శిక్షణను అందించిన కోచ్ అన్వేష్‌లను శాలవాలతో కప్పి సన్మానించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చందన అనే విద్యార్థి ఒరిస్సా రాష్ట్రంలోని భువనేశ్వర్ లో ఈనెల 24 నుండి 28వ తేదీ వరకు నిర్వహించే జాతీయ క్రీడా పోటీల్లో పాల్గొనడం జరుగుతుందని, పదవ తరగతికి చెందిన చందన అనే విద్యార్థిని జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో అత్యున్నత ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో తెలంగాణ రాష్ట్రం నుండి పాల్గొనడం గర్వకారణమన్నారు. విద్యార్థులకు కేవలం చదువులోనే కాకుండా ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వేళల్లో వివిధ రకాల క్రీడల్లో జాతీయ స్థాయి కోచ్ లచే శిక్షణను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జహంగీర్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, అకాడమిక్ అడ్వైజర్ నాజియా ఇక్బాల్, ప్రీ స్కూల్ ప్రిన్సిపాల్ షహీం సుల్తానా, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు ప్రశాంత్ కుమార్, రియాజ్, రాజేష్, మధు, పృధ్వి లతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## ఉపసర్పంచుల సంఘం జిల్లా కార్యదర్శిగా రవి

**రాయపర్తి/ప్రజాపక్షం:** ఉప సర్పంచుల సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శిగా మండలంలోని మహబూబ్‌నగర్ గ్రామ ఉపసర్పంచ్ చెన్నబోయిన రవి యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లావుడియా రాములు నాయక్ ఆధ్వర్యంలో ఈ నియామకం జరిగింది.ఈ సందర్భంగా చెన్నబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ నాపై విశ్వాసం ఉంచి జిల్లా కార్యదర్శిగా ఎన్నుకున్న రాష్ట్ర నాయకత్వానికి, తోటి ఉప సర్పంచులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఉపసర్పంచుల హక్కుల సాధన, వారి సమస్యల పరిష్కారం, గ్రామాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అని అన్నారు.

## గ్రామంలో షార్ట్ సర్క్యూట్ కాకుండా ముందస్తు చర్యలు




**ప్రజాపక్షం/నర్సంపేట:** గ్రామంలోని ఇండ్లలో ఎలక్ట్రికల్ ద్వారా వినియోగించుకుని వస్తువులకు షార్ట్ సర్క్యూట్ కాకుండా ఉండేందుకు నర్సంపేట మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామ సర్పంచ్ అజ్మీర వస్త్రం నాయక్ ముందస్తు జాగ్రత్తలు పద్దారు. గ్రామంలో ప్రజలు గృహాలలో వినియోగించుకున్న విద్యుత్ మోతాదులో వచ్చే విధంగా చంద్రయ్యపల్లి, బుచ్చి నాయక్ తండలో ఏర్పాటుచేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల ఎర్త్ వైర్ల వద్ద నీటిని పోశారు. ట్రాన్స్‌ఫార్మర్ల ఎర్తులు వద్ద సరిపడ నీరు పోయడం ద్వారా విద్యుత్ సరఫరా మోతాదును మించి ఉండదని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ విద్యుత్ హెల్పర్ భూషబోయిన రమేష్, గ్రామపంచాయతీ సిబ్బంది ఎల్లయ్య, ప్రజా ప్రతినిధులు, పలువురు పాల్గొన్నారు.

## పుష్కర స్నానం ఆచరించిన మాజీ మంత్రి మల్లారెడ్డి

**ప్రజాపక్షం/భూపాలపల్లి/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరంలో కొనసాగుతున్న 4వరోజు సరస్వతి అంత్య పుష్కరాల్లో భాగంగా త్రివేణి సంగమ తీరంలో ఆదివారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి పుష్కర పుణ్యస్నానం ఆచరించారు.తనతో పాటు వచ్చిన మిత్ర బృందంతో కలిసి త్రివేణి సంగమ నదీ తీరంలో పుష్కర స్నానాలు ఆచరించారు. తన మిత్ర బృందంతో కలిసి హర హర మహాదేవ అంటూ నదీ తీరంలో సందడి చేసారు. అనంతరం కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకొని స్వామి వారికి ప్రత్యేక అభిషేక పూజలునిర్వహించారు. అనంతరం వేద ఆశీర్వచన మంటపంలో ఆయనకు వేదపండితులు ఆశీర్వచనం అందించి స్వామి వారి శేష వస్త్రలు, సరస్వతీ మాత విగ్రహాన్ని అందించారు.

## పెట్రోల్,డీజిల్ ధరలు వారం రోజులలో మూడోసారి పెంచడం దుర్మార్గం

**ప్రజాపక్షం/వరంగల్ :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వారం రోజుల వ్యవధిలోనే పెట్రోల్ డీజిల్ రేట్లు మూడుసార్లు పెంచి ప్రజల నడ్డి విరగగొట్టి, కష్టాల పాలు చేయడాన్ని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. కేంద్ర ప్రభుత్వ బడా పారిశ్రామికవేత్తల కార్పొరేట్ శక్తుల అనుకూల ఆర్థిక విధానాలతో ప్రజలు అనేక ఆర్థిక ఇబ్బందుల ఎదుర్కొంటుంటే అది చాల దన్నట్టు పెట్రోలు డీజిల్ వంట గ్యాస్ ధరలు అంతులేకుండా పెంచి ప్రజలపై భారాన్ని మోపడం మోడీ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. అనేక ఇతర దేశాలలో అక్కడి ప్రభుత్వాలు పెట్రోల్ ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకం తగ్గించి ఆయా దేశాల ప్రజలకు ఉపశమనం కలిగిస్తుంటే మన దేశంలో మాత్రం కేంద్ర ప్రభుత్వం చీటికి మాటికి ధరలు పెంచుతూ ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నదన్నారు. శనివారం రోజున పెట్రోలుపై 87 పైసలు డీజిల్ పై 91 పైసలు పెంచడంతో మొత్తంగా లీటర్ కు వారంలో ఐదు రూపాయలు పెరిగిందన్నారు. పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెరగడంతో దాని ప్రభావంతో నిత్యవసర వస్తువుల సరుకులన్నీ పెరిగి ప్రజల జీవితాలు దుర్భరంగా తయారవుతున్నాయన్నారు. లేనిచో దేశవ్యాప్తంగా ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని , ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవల్సి వస్తుందని హెచ్చరించారు.

## పాముకాటుతో బాలుడు మృతి

**ప్రజాపక్షం/కొల్చారం :** పాముకాటుతో ఓ బాలుడు మృతి చెందిన సంఘటన మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని వరిగుంతం గ్రామంలో ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. కొల్చారం ఎస్సై మహమ్మద్ మొహీనుద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం కొల్చారం మండలంలోని వరిగుంతం గ్రామానికి చెందిన దండు తనీష్ ఇంటి ముంగిట ఆవరణలో తాతయ్యతో పాటు నిద్రిస్తున్న సమయంలో ఎడమచేతి మధ్యన వేలుకు విషపూరితమైన పాము కాటు వేయడంతోనే తన కుమారుడు మృతి చెందాడని తండ్రి ఫిర్యాదులో పేర్కొన్నాడు. తండ్రి సుధీర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. బాలుడి మృతితో గ్రామంలో విషాదఛయలు అలుమకున్నాయి.

## సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రతి ఒకరు భాగస్వాములు కావాలి

మాజీ మంత్రి ఎర్రబెల్లి




**ప్రజాపక్షం/దేవరుప్పుల:** బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రతి ఒకరు భాగస్వాములు కావాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటుచేసి పార్టీ ముఖ్య కార్యకర్తలతో సభ్యత్వనమోదు కార్యక్రమంపై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన మాజీ మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశానుసారం రాష్ట్రంలో పార్టీ బలోపేతం దిశగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అహర్నిశలు పార్టీ కోసం కృషి చేస్తున్న ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పించి వారికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి, మండల అధ్యక్ష, కార్యదర్శులు తీగల దయాకర్ గౌడ్, చింత రవి, నాయకులు రాంసింగ్ నాయక్, గాంధీ నాయక్, దామోదర్ రెడ్డి, సోమ నరసయ్య, ప్రవీణ్, సాయిలు, కాసిం, సుందర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఏల సుందర్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీలు చేసిన ట్రైనింగ్ ఎస్ఐ పుట్ట సతీష్



**ప్రజాపక్షం/ములుగు:** మలుగు జిల్లాలోని వెంకటాపూర్ మండల కేంద్రంలో ట్రైనింగ్ ఎస్ఐ పుట్ట సతీష్ ఆధ్వర్యంలో వాహనాల తరపున నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ సేవించి ప్రతి వాహనానికి సంబంధిత కాగితాలు ఉండాలని లేనిచో ఫైన్ వేయడం జరుగుతుందని ఆయన అన్నారు మందు సేవించి నడిపిన వారికి కేసులు నిర్వహించారు ఈ కార్యక్రమం పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప్పరోని గడ్డలో బడిబాట




**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** విద్యార్థుల విద్యా పురోగతి, ప్రవర్తనా అభివృద్ధి మరియు విద్యార్థుల పూర్తి శ్రేయస్సుకు శ్రమిస్తూ, విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దుతున్నా రేబర్తి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల కృషి అభినందనీయం అని ఉప్పరోని గడ్డ గ్రామ సర్పంచ్ రామస్వామి పాటుగా గ్రామస్తులు అభినందించారు. ఆదివారం మద్దూరు మండలంలోని ఉప్పరోని గడ్డలో బడిబాట కార్యక్రమంను రేబర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు చంద్రబాను ఆద్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో గ్రామ సర్పంచ్ రామస్వామి యాదవ్‌తో కలసి ప్రధానోపాధ్యాయులు చంద్రబాను గ్రామంలోని పిల్లలను తమ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. తమ గ్రామంకు రవాణ సౌకర్యం లేదని కల్పిస్తే ప్రభుత్వ పాఠశాలకు పంపిస్తామని తల్లిదండ్రులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు ఆదర్శంగా గ్రామ సర్పంచ్ రామస్వామి యాదవ్ తన పిల్లలను రేబర్తి ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తానని హామి ఇచ్చారు. ప్రధానోపాధ్యాయులు చంద్రబాను మాట్లాడుతూ, నాన్యమైన విద్యను అందించడంలో ప్రభుత్వ పాఠశాలలు భేష్‌గా పనిచేస్తున్నాయని, గ్రామాల్లోని ప్రతి విద్యార్థినిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, మల్లేశం, శ్రీనివాస్ రెడ్డి, రఫత్, రాజీ రెడ్డి, నసీరుద్దీన్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కిక్ బాక్సింగ్‌తో శరీర దృఢత్వం

మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ రాజు యాదవ్, వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్




**ప్రజాపక్షం/నర్సాపూర్:** కిక్ బాక్సింగ్ తో మానసిక ఉల్లాసం తో పాటు శరీర దృఢత్వం పెరుగుతుందని నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ లక్ష్మి రాజు యాదవ్, వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్ అన్నారు. నర్సాపూర్ పట్టణంలోని విజేత హైస్కూల్లో మెదక్ జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలరోజుల పాటు విద్యార్థులకు కిక్ బాక్సింగ్ కర్ర సాము సమ్మర్ క్యాంప్ నిర్వహించారు. అయితే శనివారం ముగింపు కార్యక్రమం సందర్భంగా పిల్లలకు సర్టిఫికెట్లు ప్రధానం చేయగా ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ లక్ష్మి రాజు యాదవ్, వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవులు హాజరై విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో జరుగుతున్న దుర్ఘటనల దృష్ట్యా ప్రతి అమ్మాయి తనను తాను కాపాడుకోవడానికి ఆత్మరక్షణ విద్యను నేర్చుకోవడం ఎంతో అవసరమని గుర్తు చేశారు. వేసవిలో కిక్ బాక్సింగ్ పై శిక్షణ ఇవ్వడం ఎంతో అభినందనీయమని అందుకు మెదక్ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ సభ్యులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీకాంత్, నిరంజన్ దాస్, అసోసియేషన్ ప్రతినిధులు నాగరాజు, శేఖర్, సమీర్, సిద్ధార్థ, ఆజాం పాల్గొన్నారు.

## యాభై శాతం సబ్సిడీపై జీలుగు విత్తనాలు



**ప్రజాపక్షం/పెద్ద శంకరంపేట :** యాభై శాతం సబ్సిడీపై జీలుగు విత్తనాలు రైతులకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 30 కిలోల బస్తా ధర 2453 రూపాయలు, జిలుగు విత్తనాలు 2.5 ఎకరాలకు సరిపోతుందన్నారు. కావాల్సిన రైతులు తమ పట్టాదారు పాసు పుస్తకం ఆధార్ కార్డు తీసుకుని వ్యవసాయ అధికారులను సంప్రదించి ఆనె్లైన్ టోకెన్ తీసుకొని ప్రాథమిక సహకారం సంఘం నందు జీలుగు విత్తనాలు కొనుగోలు చేయాల్సి ఉంటుందని వివరించారు. జీలుగు విత్తనాలు 35 నుంచి 45 రోజులు నాటిన తర్వాత పూత వచ్చే ముందు భూమిలోనే దున్నాలని, దీని వల్ల 12 కిలోల జీవపదార్థం సేంద్రీయ కర్బనంగా నేలకు అంది పంటల ఉత్పాదకత కు ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. సూక్ష్మ జీవుల వృద్ధి గాలి, నీటి నిల్వ శాతం పెరిగి మొక్క ఎదుగుదలకు ఎంతగానో తోడ్పడుతుంది. రసాయనిక ఎరువుల వాడకం తగ్గుతుంది. అలాగే 90 శాతం పబ్సిడి పై జిప్సం కూడా వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు సరఫరా చేస్తున్నామని తెలిపారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** ధూల్మిట్ట మండలం కొండాపూర్ తండాలలో ఇటీవల మరణించిన దరవత్ డోలి, మరియు నవీన్‌ల బాధిత కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ నేతలు ఆదివారం పరామర్శించారు. జనగామ ఎంఎల్ఏ పల్లా రాజేశ్వర్ రెడ్డి పంపించిన ఆర్థిక సహాయంను బిఆర్ఎస్ ధూల్మిట్ట మండల పార్టీ అధ్యక్షులు మంద యాదగిరి స్థానిక నాయకులతో కలసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదవశాత్తు మృతి చెందగం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే బాధిత కుటుంబ సభ్యులకు పార్టీ వెన్నంటి ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు దిడిగం రాజేశం, బదావత్ శ్రీనివాస్, జాటోత్ కలారం, ఇస్లావత్ రమేష్, సొసైటీ మాజీ డైరెక్టర్ భూక్య జగన్ తదితరులు పాల్గొన్నారు.

## పిసిసి చీఫ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డిసిసి చీఫ్ అంక్షా రెడ్డి



**ప్రజాపక్షం/గజ్వేల్:** తెలంగాణ పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ను సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట అంక్షారెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డిలు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి కాంగ్రెస్ పార్టీ కండువాతో సత్కరించారు. అలాగే పిసిసి ఆర్గనైజింగ్ కార్యదర్శి నాయిని యాదగిరి, గజ్వేల్, వంటిమామిడి, కొండపాక మార్కెట్ కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి, సర్దార్ ఖాన్, శ్రీనివాస్ రెడ్డి, విజయ మోహన్, ప్రభాకర్ గుప్త, నాచగిరి ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ రవీందర్ గుప్త, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి తదితరులు మహేష్ కుమార్ గౌడ్ ను సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

### పాలకుర్తిలో

**ప్రజాపక్షం/పాలకుర్తి:** పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను ఆదివారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌లో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, పీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సిరెడ్డి ఆదేశాల మేరకు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, సర్పంచ్‌లు కారుపోతుల శ్రీనివాస్, సుధాకర్, నాయకులు కుమార్, సోమయ్య, సలీం, రమేష్, వెంకన్న, ఎల్లయ్య, సాలయ్య, శ్రీనివాస్, వెంకన్న, అశోక్, రాజు, కుమారస్వామి, యాకయ్య, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని కట్కూర్ గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన దేవర నర్సింహులు (52) కూలీ పనులు చేస్తూ తన తల్లితో కలిసి నివసిస్తున్నాడన్నారు. శనివారం రాత్రి వ్యక్తిగత పనిమీద వ్యవసాయ బావి వద్దకు వెల్లిన నర్సింహులు ప్రమాదవశాత్తు అందులో పడిపోయాడన్నారు. సమాచారం అందుకున్న గ్రామస్థులు, సర్పంచ్ ఆధ్వర్యంలో మోటార్ల సాయంతో బావిలోని నీటిని తోడగా ఆదివారం ఉదయం నర్సింహులు మృతదేహం బయటపడిందన్నారు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు బచ్చన్నపేట ఎస్ఐ శ్రీకాంత్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పంచనామా అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి, తర్వాత కుటుంబ అప్పగించారు.

## సిపిఎంకు శాఖా కార్యదర్శి, రాజీనామా



**ప్రజాపక్షం/గార్ల :** గార్ల మండలం శేరిపురం మర్రిగూడెం గ్రామానికి చెందిన భూక్య పూల్ సింగ్ సిపిఎం పార్టీ శాఖా కార్యదర్శి పదవికి పార్టీ పాథమిక సభ్యతాన్వనికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా తన రాజీనామా లేకను పార్టీ అధిష్టానానికి పంపినట్లు అధివారం పత్రికాముఖంగా తెలియజేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ గత కొంత కాలంగా స్థానిక నాయకుల ప్రవర్తన,వారి ధోరణి అసంపూర్తికరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక నాయకత్వ పోకడలు నచ్చక తీవ్ర మనస్తాపంతో పార్టీ వీడాల్సి వస్తుందని తెలిపారు.

## రాకేష్ ను పరామర్శించిన నాగూర్ల..

**ప్రజాపక్షం /నడికూడ:** నడికూడ మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ నారగాని రాకేష్ ప్రమాదవశాత్తు బైక్ స్కిడ్ అయి పడగా,పలు గాయాలు కాగా వారి నివాసానికి వెళ్లి పరామర్శించి అధైర్యపడవద్దని అండగా ఉంటానని భరోసా కల్పించిన తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు.నాగూర్ల వెంకన్న వెంటా వరికెల కిషన్ రావు,నాగూర్ల సంతోష్,లోకటి నగేష్,వాంకే రాజు,రాజయ్య, నర్సింగరావు,రాజు,కుమార్ తోపాటు తదితరులు ఉన్నారు.

